

పట్టుదల ఉంటే విజయం సులువు

నవతెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థుల్లో పట్టుదల ఉంటే విజయం సాధించడం సులువు అవుతుందని సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం రిషి కాలేజీ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ పరిక్షాలాలు మంచి ర్యాంకులు వచ్చినందుకు వారిని ఆయన హైదరాబాదులో అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి మంచి భవిష్యత్తును సష్టించుకోవాలని విద్యార్థులకు సూచించారు. డైరెక్టర్ చంద్రకళ వెంకట్ మాట్లాడుతూ టెస్ట్ లో పాల్గొన్న రిషి కాలేజీ విద్యార్థులు. మా కళాశాల ప్రారంభం నాటి నుంచి అన్ని పోటీ పరీక్షలలో విజయాలు సాధిస్తూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి, మరియు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి, నరసింహ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ - బాలానగర్

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కేదిరెడ్డిపల్లి బాలానగర్ మండలం గాలిగూడా గ్రామంలో. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం కేతిరెడ్డిపల్లి సర్పంచ్ రామిరెడ్డి ప్రారంభించారు.అనంతరం కేసీఆర్ చేపట్టిన వెలుగు పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామస్తుల తరఫున కేసీఆర్‌కి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డిపల్లి సర్పంచ్ రామ్‌రెడ్డి,సెక్రెటరీ లోకానాథ్,వీరాచారి,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, అంగన్వాడీ కార్యకర్త ,ఆశా వర్కర్లు వైద్య సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు .

నత్తనడకలో ఎస్‌ఎల్‌బీసీ పనులు

- నత్తను తలపిస్తున్న ఎస్‌ఎల్‌బీసీ పనులు
- ఎస్‌ఎల్‌బిసి పనులు పట్ల చిత్తశుద్ధి కరువు
- 17 ఏండ్లుగా జరుగుతున్న పనులు
- 40 శాతం పూర్తి చేసి నిలిపేసిన కాంట్రాక్టర్లు
- నేటికీ నిర్వాసితులకు పరిహారం ఇవ్వని వైనం
- బాధితులకు పరిహారం ఇవ్వాలి: చిక్కుడు వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట



ఉమ్మడి నల్లగొండ మహబూబ్‌నగర్ జిల్లా ల్లోని చివరి ఆయకట్టుకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన శ్రీశైలం సొరంగమార్గం తవ్వకం పనులు నత్తను తలపిస్తున్నాయి. జర్మనీ టెక్నాలజీతో జరుగుతున్న పనులపై పర్యవేక్షణ కరువైంది. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్టులపై నిధులు కేటాయించి పనులు చేస్తారన్న జిల్లా ఆయకట్టు దారులు అడి అశలు గానే మిగిలాయి.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లా ల్లోని చివరి ఆయకట్టుకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్య ంతో పనులు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చివరి ఆయకట్టుకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన శ్రీశైలం సొరంగమార్గం తవ్వకం పనులు నత్తను తలపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బీడు భూములను సస్యశ్యామలం చేయాలని, ఫ్లోరైడ్ పీడిత ప్రజలకు రక్షిత తాగునీటిని ఇవ్వాలన్న యోచనతో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. రూ.3800 కోట్ల అంచ నా వ్యయంతో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007 ఆగస్టులో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. శ్రీశైలం ఎడమ కాలువపై సుమారు 50కి.మీ మేర సొరంగం తవ్వి కష్ణా నీటిని మళ్లించడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఈ సొరంగం మొత్తం నల్లమల అటవీ ప్రాంతంలో ఉండటంతో బ్లాస్టింగ్‌కు అటవీశాఖ నిరాకరించింది. దీంతో సొరంగం పనులకు టన్నెల్ బోరింగ్ మెషీన టీబీఎం విధానాన్ని ఎంచుకున్నారు. ఇరు వైపులా రెండు టీ బీఎం మెషీన్లతో కొండను తొలుస్తారు. టన్నెల్-1 సొరంగ మార్గం ఇనలెట్ పనులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దోమలపెంట నుంచి ప్రారంభమై అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ముగుస్తాయి. ఇది మొత్తం 43కి.మీ ఇరువైపులా టీబీఎంల తో తవ్వుకుంటూ ఇప్పటివరకు 33.305కిలోమీటర్లు పూర్తి చేశా రు. మరో 10కిలోమీటర్ల మేర తవ్వాల్సి ఉంది. టన్నెల్-2ను చంద ంపేట మండలం తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్ము వరకు 7.25 కి.మీ సొరంగం తవ్వాల్సి ఉండగా, అక్కడ ఇబ్బందులు లేకపోవడంతో బ్లాస్టింగ్ పద్ధతుల్లో పూర్తి చేసి లైనింగ్ పనులు తుదిదశకు చేర్చారు.2018 మే నెలలో టన్నెల్ బేరింగ్ మిషన మరమ్మతుకు గురికావడంతో సొరంగమార్గం టన్నెల్ 1 పనులు నిలిచిపోయాయి. ఇటీవల బేరింగ్ ఏర్పాటుతో సొరంగం తవ్వకం పనులు మొదలయ్యాయని అధికారులు చెబుతున్నప్పటికీ పనులలో వేగం పెరగడం లేదు. అయితే శ్రీశై లం నుంచి కొనసాగుతున్న ఇనలెట్ పనులు టన్నెల్2 సాంకేతికలోపం కారణంగా నిలిచిపోయాయి. నిర్మాణానికి నిధుల కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ బిల్లులు రావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నల్గొండ జిల్లా పరిధిలో నాలుగు లక్షల ఎకరాలకు, మహబూబ్‌నగర్ పరిధిలో 5వేల ఎక రాలకు సాగునీరు అందించాలి. పనులు నత్తనడకన నడ వడం వలన సాగు భూములు బిల్లుగా మారాయి. 17 సంవత్సరాలు గడుస్తున్న పనులు పూర్తి కాకపోవడం పట్ల బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా మార్లపాడు తండా కేశ్య తండా జోగులా తండ పరిధిలో 3000 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తి చేయాలంటే ముందుగా ముంపు బాధితులకు పరిహారం అందించాల్సి ఉంది. నాగర్ కర్నూల్ జిల్లా సమీప గ్రామీణ పరిధిలో 3000 ఎకరాలు ముంపుకు గురవు తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎస్‌ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేయాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేయాలి

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో మన్నె వరి పల్లి దగ్గర నిర్మిస్తున్న ఎస్‌ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేయాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టు మరింత మందగోడిగా నడుస్తుంది. 17 సంవత్సరాలైనా పూర్తి కాకపోవడం వల్ల ఆయ కట్టు బీల్లు గా మారాయి. ఇంకా 2500ఎకరాలకు పరిహారం అందించాల్సి ఉంది. ఇప్పటికైనా బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట

ఉద్యోగుల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరం : కలెక్టర్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమీకత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఉద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేక కంటి వెలుగు శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. బుధవారం ఆయన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలు, గ్రామాలలో ఉంటూ ఐడిఓసి లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులు కంటి వైద్య పరీక్షల కోసం సెలవు పెట్టి వారి వారి ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునేందుకు ఉన్న ఇబ్బందిని దష్టిలో ఉంచుకుని సమీకత జిల్లా అధికారుల కార్యాలయాల భవన సముదాయంలో పని చేస్తున్న ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 19 న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో కంటి వెలుగు కోసం 45 బందాలను నియమించామన్నారు. ఇవన్నీ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో సుమారు లక్ష మంది ప్రజలు కంటి పరీక్షలను చేయించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయ క్, డాక్టర్ శశికాంత్, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి వినోద్ రెడ్డి, డాక్టర్ మోతిలాల్, డాక్టర్ సంధ్యా కిరణ్మయి, శ్వేత, జరీనాఉన్నారు .

'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి '



నవతెలంగాణ-బాలానగర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బుధవారం గ్రామపంచాయతీ కార్మికులతో కలసి ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు.అందరికీ ఐడెంటి కార్డులు ఇవ్వాలన్నారు. జీవో ఇచ్చిన మండల అధికారులు నిర్లక్ష్యంతో ఇప్పటివరకు ఎవరికీ కూడా 10 లక్షల ఇన్సూరెన్స్ చేయలేదు. అట్లాగే కార్మికులకు రావాల్సిన సబ్బులు, నూనె, డబ్బులు ఇవ్వడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని 10 లక్షల ఇన్సూరెన్స్ చేయించా లన్నారు,. అనంతరం మండల పంచాయతీ విస్తీర్ణ అధికారికి వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురుమూర్తి ,గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు కృష్ణయ్య, మణెమ్మ, పోచయ్య, శ్రీశైలం, ఇస్తారయ్య బాలకృష్ణ, లింగమ్మ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగంచేసుకోవాలి : జడ్పీటీసీ

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామంలో 18 సం. పైబడిన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామంలో ఎనిమిది రోజులపాటు కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులు, కళ్లద్దాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లలితా చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కాశీనాథ్ రెడ్డి,వైద్య బందం అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

మోకాళ్ళ బాధతో సర్పంచుల ఇబ్బందులు




నవతెలంగాణ-బాలానగర్

మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న ఇద్దరు సర్పంచ్ల బాధలు నేడు వెలుగులోకి వచ్చాయి మహబూబ్‌నగర్ బాలానగర్ మండల పరిధిలోని పెద్దపల్లి సర్పంచ్ మెడికల్ శంకర్ మోకాళ్ళ బాధతో గత మూడు నెలల నుండి బాధపడుతూ హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజాపూర్ మండల పరిధిలోని కుర్ర తండా సర్పంచ్ హనుమంతు నాయక్ మోకాళ్ళ బాధతో ఇబ్బందులు పడుతూ లేవనేని పరిస్థితిలో ఉన్నట్లు తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రిని ఆశ్రయిస్తే 10,000 లక్షలు ఖర్చు అవుతాయని అన్నారు. తమ వద్ద డబ్బులు లేక బాధపడుతూ లేవలేని పరిస్థితిలో ఉన్నట్లు సర్పంచ్ హనుమ నాయక్ తెలిపారు.మోకాళ్ళ నొప్పులతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పెద్దాయపల్లి సర్పంచ్ మెడికల్ శంకర్. ప్రభుత్వం తమను ఆదుకోవాల్సిందిగా కోరారు.

నేడు చలో ఇందిరా పార్క్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు సాధనకై గురువారం రోజు చలో ఇందిరా పార్క్ ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి చంద్రకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. కావున సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి స్థలం లేని పేదలకు 120 గజాల స్థలం కేటాయించి వాటికి నిర్మాణం కోసం డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికైనా తాము ఇచ్చిన హామీలు అర్హులైన పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలో దిగిటిపల్లి దగ్గర ఉన్న డబల్ బెడ్ రూములు మిగిలినవి అర్హులకు పంచాలని ఏనుగొండ దగ్గర నిర్మిస్తున్న డబల్ బెడ్ రూములు వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు.

ఇంటర్నేషనల్ కరాటే టోర్నీకి తరలిన డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు

నవతెలంగాణ మహబూబ్‌నగర్

విశాఖపట్నంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నేటి (గురువారం) నుంచి ఈనెల 12. వరకు జరిగే మొదటి ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ (సీఎం కప్) కు మహబూబ్నగర్ పట్టణంలోని డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ఎంపికైనట్లు మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షులు, మాస్టర్ ఎస్ కే.మోసీన్ తెలిపారు. విద్యార్థులు బుధవారం జిల్లా కేంద్రం నుంచి విశాఖపట్నం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాస్టర్ మోసీన్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో మనోవికాస్ - 25 కేజీ (గ్రీన్ బెల్టు). మహిధర్-23కేజీ, సాయినాథ్-28కేజీ (ఆరెంజ్ బెల్టు). సింధూర- 32 కేజీ(వైట్ బెల్టు), సాదియ - 45కేజీ (బ్లాక్ బెల్టు), సాయిప్రియ-38కేజీ (బ్లూబెల్టు). సాయి అక్షర - 26కేజీ (బ్లాక్ బెల్టు) విభాగాల్లో పోటీపడుతున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు వెళుతున్న విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే డూఇండియా ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, మోసీన్ ం తదితరులు అభినందించారు.ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో ప్రతిభచాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట్ రాములు, ఫహీం, అర్షాత్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూమి రైతులకు పట్టాలిచ్చేందుకు సిద్ధం కావాలి

- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈర్ల శ్రీధర్



నవ తెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లాలో 1950 మంది అర్హులైన పోడు భూమి రైతులకు పోడు పట్టాలు ఈ నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ఇచ్చేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈర్ల శ్రీధర్ జిల్లా అధికారులకు సూచించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ప్రొడక్షన్ విజిలెన్స్ ఎలుసింగ్ మేరు, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ లతో కలిసి పోడు భూముల పట్టాలపై ఆర్డీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లాలో అర్హులైన వారికి పోడు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా ఫిబ్రవరి 11 తేదీ లోపు జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి, ఆర్ఓఎఫ్ఆర్ చట్టంలో చూపబడిన నిబంధనలకు లోబడి ఉన్న మొదటి విడతలో అర్హులైన 1950 మంది రైతుల పాస్ పుస్తకాలను సిద్ధం చేసేలా కార్యాచరణను పూర్తి చేసుకోవాలని ఆర్డిఓ లను ఆదేశించారు. అన్ని అర్హులై ఉండి, ఆధారాలు సమర్పించిన 1950 మంది పోడు రైతుల ధ్రువపత్రాలను పరిశీలించి, వారికి సంబంధించిన ఓటర్ ఐడి, రేషన్ కార్డు లేదా గ్రామ పెద్ద ధ్రువీకరణ పత్రంలో ఏదైనా ఒక ఆధారాన్ని ఆన్లైన్లో నమోదు చేసి ఈ నెల 11వ తేదీ లోగా జిల్లాస్థాయి కమిటీలు ఆమోదం తెలిపి రాష్ట్రస్థాయి కమిటీకి చేరవేయాలని ఆదేశించారు. అర్హులైన వారిలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పోడు రైతులకు లబ్ధి చేకూరేలా పోడు చట్టంలో ఉన్న కొన్ని సవరణలు చేసేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను సైతం పంపిందన్నారు. ఆర్డీవోలు సంబంధిత రైతుల ఆధార్ వివరాల ఆధారంగా రేషన్ కార్డు లేదా ఓటర్ ఐడిలన వివరాలను పౌరసరఫరాల, జిల్లా ఎన్నికల ఆన్లైన్లో వివరాల నుండి సేకరించి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఎవరివైనా రైతుల ఓటర్ ఐడెంటి కార్డు, రేషన్ కార్డు అందుబాటులో లేని వారికి గ్రామ పెద్ద ధ్రువీకరణ పత్రాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. డూప్లికేట్ దరఖాస్తులు, మైనర్లు, సేద్యంలో లేని వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కొన్ని దరఖాస్తులను రాష్ట్ర స్థాయిలోనే పరిశీలించడం జరిగిందన్నారు. పోడు పట్టాలను పది ఎకరాల కన్నా ఎక్కువగా ఉండడానికి వీలు లేదన్నారు. ఇప్పటికే 7 ఎకరాల పైబడి పోడు పట్టా ఉన్నవారి దరఖాస్తులను పరిగణంలోకి తీసుకోవడం లేదన్నారు. ఆన్లైన్లో ఎంట్రీ చేయు విధానాన్ని అధికారులకు ఆయన వివరించారు. ఈ నెల 11వ తేదీలోగా జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపి ఆన్లైన్లో అప్లోడ్ చేసి రైతుల పాసుబుక్కులను ప్రింటింగ్ చేసుకొని సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎలుసింగ్ మేరు మాట్లా డుతూ..పోడు రైతులకు నిబంధనలకు లోబడి పట్టాలు పంపిణీ చేసేలా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన వారికి పోడు పట్టాలు అందేలా కృషి చేయా లన్నారు. అటవీ సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లాలో పోడు పట్టాల కోసం ఇప్పటికే 300 దరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. జిల్లాలో వంద శాతం సర్వే, వెరిఫికేషన్ పూర్తయిందని తెలిపారు. అదే విధంగా వంద శాతం గ్రామ సభలు తీర్మానాలు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మను చౌదరి, మోతిలాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి రెడ్డి, ఎండిఓ నవీన్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఆర్డీవోలు పాండు నాయక్, హనుమాన్ నాయక్, నాగలక్ష్మి, రాజేష్ కుమార్, సహాయ గిరిజన అధికారి కరుణాకర్ రెడ్డి, ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర బడ్జెట్ '



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆరోపించారు. సోమవారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ర్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్,ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్లో మరొకసారి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి మొత్తం బడ్జెట్ 2,90396 కోట్లలో కేవలం 19093 కోట్ల కేటాయింపులు (6.57శాతం) కి మాత్రమే పరిమితం చేయడం విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి అర్థమవుతుదనారు.వీటిలో పాఠశాల విద్యాశాఖకు కేవలం 16092 కోట్లు (5.54శాతం) మరియు ఉన్నత విద్యకు 3001 కోట్లు (1శాతం) కేటాయించారు.మొత్తం బడ్జెట్ 2,90,396 కోట్లలో, కనీసం 10శాతం నిధులు కూడా కేటాయించలేదు.అంటే విద్యారంగం పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి ఏ రకంగా ఉందో మనకు అర్థమవుతుంది. ఈ సారి ఉన్నత విద్యకు సంబంధించి 3001 కోట్ల రూపాయలు (1శాతం) మాత్రమే కేటాయించి, దాన్లోంచి రూ. 500 కోట్లు విశ్వ విద్యాలయాలలోని మౌలిక వసతుల కల్పన కోసం కేటాయించారన్నారు.తద్వారా ఉన్నత విద్యలో కూడా నామమాత్ర కేటాయింపులేనని అర్థ మౌతుంది. బడ్జెట్ లో కేటాయించిన నిధులు యూని వర్సిటీలోఉన్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా సరిపోలేదన్నారు. నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు రాధిక జిల్లా కమిటీ సభ్యులు నందు, మనీషా శ్రీనాథ్, నాయకులు మల్లేష్, రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా - మాగనూరు మధ్య బ్రాడ్ గేజ్ లైన్ ప్రారంభం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



కృష్ణ మాగనూర్ మధ్య నూతన బ్రాండ్ కేజీ లైన్ ప్రారంభించడం ద్వారా ఉత్తర దక్షిణ దిశలకు వెళ్లే ప్రయాణికులకు రాకపోకల మార్గం సుగమం అయిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. బుధవారం ఆయన మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ నుండి బ్రాండ్ గేజ్ లైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ - మునీరాబాద్ నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా కష్ణా-మాగనూర్ స్టేషన్‌ల మధ్య 12.7 కిలోమీటర్ల దూరం మేర కొత్త బ్రాడ్ గేజ్ విద్యుత్ రహిత ప్రధాన లైన్ పనులు పూర్తి చేసి నేడు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు పరిధిలో ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్ అని వారు తెలిపారు. మహబూబ్‌నగర్ - దేవరకద్ర విభాగం ఇప్పటికే సికింద్రాబాద్-కర్నూల్ మధ్య గల సెక్షన్ ఇప్పటికే ఉందన్నారు.ఇప్పుడు ఈ కొత్త లైన్ దేవరకద్ర నుండి ప్రారంభమవుతుందన్నారు. మిగిలి వున్నా మాగ నూరు - కృష్ణా మధ్య గల చివరి భాగం పనుల పూర్తితో మహబూబ్‌నగర్ - మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్ట్ భాగమైన దేవరకద్ర - కృష్ణా మధ్య 66 కి.మీ.మేర దక్షిణ మధ్య రైల్వే పరిధి లోని మొత్తం పనులు పూర్తి కావడంతో పాటు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహబూబ్‌నగర్ - మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు గాను రూ. 3543 కోట్ల తాజా అంచనా వ్యయంతో దేవరకద్ర - కృష్ణా మధ్య 66 కి.మీ.ల మేర విస్తరించి వున్నా పనులను పూర్తి చేసేం దుకు దక్షిణ మధ్య రైల్వే ద్వారా తాజా సవరి ంచిన అంచనా వ్యయం రూ. 943 కోట్లు. దేవరకద్ర - జక్లెయిర్ మధ్య 28.3 కిలోమీటర్ల సెక్షన్ మార్చి 2017లో, జక్లైర్ - మక్తల్ మధ్య 11.5 కిలోమీటర్ల సెక్షన్ 2020 ఆగస్టులో, మక్తల్ - మాగనూరు మధ్య 13.3 కిలోమీటర్ల విస్తరించి వున్నా సెక్షన్ పనులు మార్చి 2022లో పూర్తయ్యాయి . ఇప్పుడు మాగనూర్ - కష్ణ మధ్య గల చివరి భాగమైన 12.7 కి.మీ నిడివి గల నూతన రైల్వే లైన్ పనులు పూర్తితో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గల మొత్తం సెక్షన్ పనులు పూర్తి అయినట్లైంది. దేవరకద్ర, కృష్ణా మధ్య విభాగంలో పనులు పూర్తి కావడంతో ఇప్పుడు ఈ లైన్ గుండా హైదరాబాద్ నుండి దక్షిణాది రాష్ట్రాల్లోని రాయచూర్, గుంతకల్, బళ్లారి, హుబ్లీ, గోవా వంటి అనేక ముఖ్యమైన నగరాలకు అత్యంత అందుబాటులో ఉండే మార్గం గా మారనున్నది. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోనిజంగంరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం కోస్గి.సరోజన అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేమహేశ్ రెడ్డితక్షణసాయంగా స్థానిక నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోస్గి . హన్మంతు,రామచంద్రరెడ్డి ,తమ్మరాంచంద్రయ్య,వట్లోళ్ల. రమేష్ రెడ్డి,పెంటన్న,జనార్దన్‌గౌడ్,శ్రీధర్,శ్రీను,జోగు కృష్ణగౌడ్,పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎంబీఏ విద్యార్థి దుర్మరణం

నవతెలంగాణ- కల్వకుర్తి




కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి థియేటర్ సమీపంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంబీఏ విద్యార్థి మణికంఠ 24 అక్కడికక్కడ మతి చెందాడు. పట్టణానికి చెందిన మణికంఠ హైదరాబాదులో ఎంబీఏ చదువుతున్నాడు కల్వకుర్తిలో ఓ వివాహ వేడుకలలో పాల్గొనేందుకు మంగళవారం వచ్చిన ఆయన రాత్రి 11 గంటల ప్రాంతంలో మోటార్ సైకిల్ పై వస్తుండగా కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేస్తున్న గాని మణికంఠ మతి చెందాడు. దీంతో అతని కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. 24 ఏళ్ల వయసులోనే నిండు నూరేళ్లు ఇండియా అంటూ కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించింది. ఈ సంఘటనపై ఎస్సై రమేష్ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

భూకంప మృతులకు శాంతి సంఘీభావ నివాళులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ చౌరస్తాలో తురికియా సిరియా భూకంపం లో చనిపోయిన పౌరుల సంతాప సూచకంగా అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేసి మృతులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్ష వర్గం కె లక్ష్మణ్ గౌడ్, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, ప్రధాన కార్యదర్శి హనీఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంలో వేలాదిమంది పౌరులు సిరియా, తుర్కియ దేశాలలో మరణించడం అత్యంత విషాదకరమైన సంఘటనగా అభివర్ణించారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కిష్టయ్య గారు, పద్మ, జాలాల్ పాషా, నయన్ సిద్దిఖ్, రెడ్ క్రాస్ గాంధీ, ఆమెర్ సోహెల్, కురుమూర్తి, అడ్వకేట్ విల్సన్, సురేష్, రామ్మోహన్, పి విజయ్ కుమార్, మహ్మద్ అబ్బాస్, సంతోష్, జహంగీర్, కృష్ణయ్య, అహ్మద్, సోయబ్, ముంతాజ్ ఇమామ్,తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లిలో విగ్రహాల ప్రతిష్టాపన

తిమ్మాజీపేట : మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన వంశ పారంపర్య ధర్మకర్త పూజారి విజయ రాఘవాచారి ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రతిష్టాపించి ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజ్, ఎంపీటీసీ సభ్యులు తిరుపతయ్య భక్తులు తిరుపతయ్య గౌడ్, రాజ్ కుమార్ గొరిట రాములు, మేస్త్రీ వెంకటయ్య పరశురాం, లక్ష్మయ్య గౌడ్, బక్కన్న రవీందర్, వెంకటాయ గౌడ్, సింగోటం, కొమ్ము మన్యం, కృష్ణయ్య పరమేశ్వర్, లక్ష్మయ్య ఉన్నారు

పనులు వేగవంతం చేయాలి

నవ తెలంగాణ - ఊట్కూ ర్



నర్సరీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో కాళ్లప్ప ఉన్నారు బుధవారం మండలపరిధిలోని పగిడిమారి గ్రామంలో నర్సరీ ఫీడర్ ఛానల్ పనులను పరిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ పనులను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. పనులు ఎంతమంది కూలీలు ఉన్నారు కూలీలు చేస్తున్న పని విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.



రైతులకు రుణమాఫీ చెల్లించాలి : రైతు సంఘం

నవతెలంగాణ - ఆత్మకూర్

రైతులకు లక్షరూపాయలతో పాటు వడ్డీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్య దర్శి రాబర్ట్ మాట్లాడుతూ.. అసలు లక్ష, వడ్డీ ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తాజా బడ్జెట్లో రూ.90,000 వరకు చెల్లించేందుకు నిధులు కేటాయిం చామని ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రకటించారు.లక్ష రుణమాఫీ చేస్తామని రూ.90,000 వరకు చెల్లిస్తామనడం సరికాదని అన్నారు. సమా వేశంలో సీపీఐ అమరచింత మండలం కార్యదర్శి అబ్రహం, జిల్లా కార్యవర్గ సభ్యులు మోష లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మచ్చల నివారణకు చర్యలు



ఆత్మకూరు : రాష్ట్ర లెప్రసీ సర్వే హైదరాబాద్ వైద్య బృందం మండలంలోని తిపుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధ వారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిసర ప్రజలకు ఇది వరకు ఆశా కార్య కర్తలు సర్వే చేసి గుర్తిం చి న మచ్చలున్న వారిని పిలిపించి విచారిం చారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య బృందం డాక్టర్ సంతోషిలత, స్థానిక వైద్యులు ప్రత్యూష, ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్ ,ఆశా కార్యకర్తలు, వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి/వనపర్తిరూరల్ : వనపర్తి జిల్లాలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు కంప్యూటర్ అనుభవం కలిగినటువంటి మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తు చేసుకోవాలని బోయజ్ బెస్ట్ కెరీర్ ఏజెన్సీ ఎస్ జె అజయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో బోటనీ సబ్జెక్టుకు ఔట్సోర్సింగ్ కింద అర్హులైన అభ్యర్థుల నుంచి ఒక పోస్టు , డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు పీజీడీసీఏ కంప్యూటర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. జూనియర్ లెక్చరర్ బోటనీకి బీఈడీ పూర్తి చేసి పీజీలో 50శాతం మార్కులు కలిగి ఉండి మూ డేళ్ల అనుభవం ఉండాలన్నారు. సెక్యూరిటీ గార్డ్ మూడు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని బెస్ట్ కేర్ ఏజెన్సీ బోయాజ్ తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ కొరకు 8వ తరగతి చదివి ఉండాలని, 45ఏళ్ల పైబడిన వారు ఈ నెల 20 లోగా తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్బాలుర కళాశాలలో దరఖాస్తులు సాయంత్రం 5 గంటలక సమర్పించాలని కోరారు. మిగతా వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

దరఖాస్తు చేసుకోండి ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక, ఆర్థిక సాధికారత అవార్డ్స్ కు ఎంపికైన వారి నుంచి రాష్ట్రస్థాయి అవార్డ్సకు నామినేషన్స్ చేసుకోవాలని జిల్లాసంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో స్త్రీ ఆర్థిక, సాంఘిక స్వావలంబనలో చెప్పుకోదగ్గ విజయం సాధించిన వారు చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను ఈ నెల 16 లోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్



కొత్తకోట : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అభిప్రాయపడ్డారు. బుధవారం కొత్తకోట మండలం విలియంకొండ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి హైస్కూల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తయారు చేయించిన పదో తరగతి మోడల్ పేపర్లను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ పదో తరగతికి సంబంధించి అన్ని సబ్జెక్టుల మోడల్ పేపర్ చదివితే 10/10కు మార్కులు సునాయాసంగా సాధించవచ్చని అన్నారు. ఎమ్మెల్యే తన స్వొంత ఖర్చులతో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్‌ను అందజేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా తెరాస అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, ఆర్బివిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెన్నరాములు



నవ తెలంగాణ - పెబ్బేరు

బీసీ రిజర్వేషన్లను యాబై శాతానికి పెంచాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నాగనమోని చెన్నరాములు అన్నారు. బుధవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు.. ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. నూటికి 70 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు సరిపోవన్నారు.దీంతో విద్య, ఉపాధి రంగాల్లో బీసీలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం,మతం, పార్టీలకు అతీతంగా ప్రజలు తమ కార్యక్రమానికి మద్దతు పలుకుతున్నారన్నారు.కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి ఘనపురం కృష్ణ, జిల్లా కో ఆర్డినేటర్ సత్యం సాగర్, ఎంపీటీసీ ఎల్లస్వామి, మండల మహిళా కన్వీనర్ సుజాత, ధర్మన్న, నచ్చికేత, మాసన్న, రమేష్ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వానికి..
ప్రజలే తగిన బుద్ధి చెబుతారు : మాజీ ఎమ్మెల్యే



ఊర్కొండ : టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలని విస్మరించినదని, పాలన చేసే నైతిక హక్కు కోల్పోయిందని.. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్ర శేఖర్ విమర్శించారు. బుధవారం ఊర్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద, బలహీన, వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా, కాల యాపన చేసిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ, డబుల్‌బెడ్రూం, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని.. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బీఆర్ఎస్(టీఆర్ఎస్) పార్టీపై దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ అమలు చేస్తున్నారో చూయించాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'



పెబ్బేరులో..



వనపర్తి రూరల్‌లో..



కొత్తకోటలో..

వనపర్తి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం [illegible]కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని చీమనగుంటపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కంటివెలుగు పీఓ డాక్టర్ సాయినాథ్‌రెడ్డి శిబిరాన్ని పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ పరిశీలించి అవసరమైనవారికి అద్దాలు అందజేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని 18ఏళ్లు పైబడిన వారు విధిగా కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు.

విధిగా కంటి పరీక్షలు చేసుకోవాలి : జిల్లా అధికారి

పెబ్బేరు : గ్రామస్తులు విధిగా కంటి పరీక్షలు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని ఈర్లదిన్నే లో కంటివెలుగు శిబిరాన్ని జిల్లా పంచాయతీ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు శిబిరంలో గ్రామస్తులందరూ కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. అలాగే దూరపు, దగ్గర చూపు లేనివారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, స్థానిక సర్పంచ్ పద్మ కురుమన్న యాదవ్, కంటి వెలుగు వైద్య అధికారి డాక్టర్ సుధారాణి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఆప్తాలమిక్ నాగరాజు, డాట్ ఎంట్రీ ఆపరేటర్ నీహారిక, పంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్, శకుంతల, విజయ, వార్డ్ మెంబర్లు , ఆశా కార్యకర్తలు సత్యమ్మ, రే ణుక, జయలక్ష్మి, నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు, కంటివెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి : ఎంపీపీ

పెబ్బేరు : 'కంటివెలుగు' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నక్కల పద్మమ్మతో కలిసి ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. అంధత్వ నివారణ కు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు రాకేష్ రెడ్డి , కంటి వెలుగు సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' పరిశీలన

కొత్తకోట : కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో బుధవారం రెండవ కౌన్సిల్ పరిధిలో చావిడి దగ్గర ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ పరిశీలించారు. రోజు ఎంత మంది కంటి వెలుగులో పాల్గొని కంటి పరీక్షలు చేసుకుంటున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ రాధాకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములు యాదవ్ , మాజీ వార్డు సభ్యులు సుభాష్, వినోద్ సాగర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో..

కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి



మునిసిపాలిటీలలో సమస్యలు పరిష్కరించేలా కమిషనర్లు, సిబ్బంది కలిసికట్టుగా పని చేసి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఐడీఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపాలిటీల కమిషనర్లతో పలు అంశాలపై బుధవారం సమీక్షలు నిర్వహి ంచారు. ముందుగా వనపర్తి మున్సిపాలిటీలోని రోడ్డు వెడల్పు పనులు ఎంతవరకు వచ్చాయని కమిషనర్ను అడిగి తెలుసుకున్నారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలో మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే కోర్టు కేసులు పన్ను వసూలు అన్ని విషయాలు కమీషనర్‌నుఅడిగి తెలుసు కున్నారు. అలాగే నర్సరీలపై దృష్టి సారించాలన్నారు. హరితహారం పట్టణ సుందరీకరణ పనులు ఇతర పనులు పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలలో ఆన్యువల్ రిపోర్ట్ ఇంకా బడ్జెట్‌పై ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు 6:00 తర్వాత ఫీల్డ్‌పై కనపడాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ఎన్ని మున్సిపాలిటీలలో నీరు పారుతున్నాయి, సమస్యలు కలిగిన ప్రాంతాలేవి అంటూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని రకాల పన్ను వసూలు డిజిటల్ రూపంలో వసూలు చేయాలని, మార్చి 31 లోపు అన్ని మున్సిపాలిటీలలో పన్నులు వసూలు చేసేలా కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమా వేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, రమేష్, ఖాజా, కొత్తకోట కమిషనం ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్సై రాములు



ఊట్కూర్ : ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉట్కూరు లోని పోస్టాఫీస్ ఏరియాలోలి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని, గంజాయి , డ్రగ్స్ , మద్యం, ధూమపానం తదితర వాటికి యువత ఆకర్షితులై బానిసలై అనేక నేరాలకు పాల్పడుతున్నారన్నారు. చాలామంది డబ్బు లేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుందన్నారు. అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకొంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండాడబ్బులు పంపించడం జరు గుతుందన్నారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మహేష్, రాజ నర్సయ్య, శివ, చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రైతన్నలకు మేలు : మాజీ ఎమ్మెల్యే

వంగూరు : గతంలో కాంగ్రెస్ పాలనలోనే రైతన్నలకు మేలు జరిగిందని కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం జూడో యాత్రలో భాగంగా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు టీఆర్ఎస్ పేరుతో జాతీయ పార్టీ అని చెప్పి నాటకానికి ఒడిగట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్ రద్దు చేయడం ఖాయమని రైతులకు సూచించారు. పేదలకు డబుల్ బెడ్రూంలు, దళితులకు మూడెకరాల భూమి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అర్హులైన వారికి రేషన్ కార్డులు వృద్యాప పింఛన్లు నేటికీ ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎస్ రెడ్డి ,సర్పంచ్ భారతమ్మ , ఉప సర్పంచ్ వేమారెడ్డి , మండల అధ్యక్షుడు పండిత్ రావు, ఎంపీటీసీ రమేష్ గౌడ్,జనార్దన్,తిరుమలేశు, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గట్టు : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బలిగేర గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గట్టు మండల జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు. ఆయన వెంబడి సర్పంచ్ హనుమంత నాయుడు ఏసన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం

కొత్తకోట : కొత్తకోటకు చెందిన టీఆర్ఎస్ నాయకులు బుడగ జంగం ఎల్లప్ప సోదరుడు బుడగ జంగం ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. వీరి వెంబడి కౌన్సిలర్ చింతలపల్లి రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సుభాష్, వినోద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



నవతెలంగాణ - ఆత్మకూర్

దళితులపై దాడి చేసిన మతోన్మాదులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథ జిల్లా నాయకులు ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నందిపహాడ్ గ్రామంలో గత రెండ్రోజుల క్రితం దళితులపై దాడికి పాల్పడడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి దళితులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఉప తాహసీల్దారుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు వెంకటయ్య, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. విజయ్, డివిజన్ నాయకులు సీ .రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన అంగన్‌వాడీలు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా అంగన్వాడీ టీచర్లు , హెల్పేర్లు సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి సహకారంతో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత , అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.మహిళలు, పిల్లల అభ్యున్నతిలో అంగన్వాడీ టీచర్స్ అండ హెల్పర్ల పాత్రకీలకమైనదని అందుకువారికి సూచకంగా సమస్యల పరిష్కారాన్ని చూపించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సౌదమిని, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఇందిరమ్మ, ఉపాధ్యక్షులు ఉమలత, గిరిజ, వీరమ్మ కార్యదర్శులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో జన్మదిన వేడుకలు

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ అంధుల పాఠశాలలో జములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ శ్రీమతి రావూరి మాదవి ఓం ప్రకాష్ కాంళ్లే ఆధ్వర్యంలో నిర్వహించిన జనహృదయ నేత మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్‌కి శాలువా, పూలమాలతో సన్మానించి చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. చిన్నారులు చైర్మన్‌కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులకు కేశవ్ అల్పాహారం వడ్డించారు. భవిష్యత్తులో మీరు మరింత శోభా యమా నంగా ఉన్నతంగా మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి, సంపూర్ణ ఆయు రారోగ్యలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండా లని భగవంతుడుని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమన్నారాయణ నాగరాజు బీఆర్ఎస్ నాయకులు మోబిన్ గోనెగండ్ల జగదీష్ , వడ్డేకృష్ణ , యూత్ సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

నాగర్‌కర్నూలు

3

గురువారం 9 ఫిబ్రవరి 2023



నేడు కంటిపరీక్ష శిబిరం

నవ తెలంగాణ- కందనూలు

నాగర్కర్నూల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం వద్ద ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హైదరాబాద్ మెడివిజన్ వారిచే ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు, పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఉచిత కంటి పరీక్షలునిర్వహించి అపరేషన్స్ అవసరం అయిన వారికీ హైదరాబాద్‌లో ఉచిత ఆపరేషన్స్ నిర్వహిస్తారు కావున అవసరం అయినవారు తమ హెల్త్ కార్డు తో సకాలం లో హాజరు అయ్యి అవకాశాన్ని వినియోగించుకోన వలసిందిగా విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు జే రామచంద్రారెడ్డి తెలిపినారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ

కందనూలు : నాగర్ కర్నూల్ మండల పరిధిలోనీ గగ్గలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీ చేశారు. లబ్దదారులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి డాకె సుధాకర్‌లాల్ గ్రామ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

చెంచు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



అచ్చంపేట రూరల్ : నల్లమల అటవీ ప్రాంతంలోని మల్లాపూర్ పెంట , రాంపూర్ పెంట, పుల్లయిపెంట లలో నివాసం ఉంటున్న చెంచు మహిళలకు అటవీ శాఖ, మరియు అపోలో ఫాం డేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును బుధవారం నిర్వహించారు. 70 మంది చెంచు మహిళలకు అపోలో ఫౌండేషన్ డాక్టర్ గాయత్రి మరియు సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గురువయ్య, బీట్ ఆఫీసర్ ప్రవీణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

భీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా

తెలకపల్లి : జీవిత బీమా(ఇన్సూరెన్స్)తో కుటుంబాలకు ఆర్థిక భద్రతా, భరోసా ఉంటుందని ఏపీజీవీబీ రీజనల్ బ్యాంకు మేనేజర్ భీమ్సేన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జమిస్తాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఏపీజీవీబీ కార్వంగ బ్రాంచ్ ఆధ్వర్యంలో బీమా అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 నుంచి 65 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బ్యాంకులలో బీమా (ఇన్సూరెన్స్) చేసుకోవాలని సూచించారు.అనంతరం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై గ్రామానికి చెందిన రైతు కత్తి మల్లేష్ మృతి చెందగా ఏపీజీవీబీ బ్యాంకులో బీమా ఇన్సూరెన్స్ చేసి ఉండడంతో వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ పరమేశ్వర్, ఫీల్డ్ ఆఫీసర్ తులసమ్మ, ఎఫ్ఐసి నోడల్ అధికారి సివి రమేష్, పిపి శాస్త్రి, ఎస్బిఐ జనరల్ బీ డీ ఎం ప్రకాష్ రెడ్డి, నరేష్, బ్యాంకు మిత్ర శివమహాలక్ష్మి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అభయుడి సన్నిధిలో ఎర్ర శేఖర్ ప్రత్యేక పూజలు..

ఊరుకొండ : ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట అభయాంజనేయ స్వామివారిని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఊర్కొండ పేటలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

కల్వకుర్తి టౌన్ : మున్సిపార్టీ పరిధిలోని ఇందిరానగర్ 21వ వార్డులో దాదాపు పది లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ సత్యం సోమవారం సాయంత్రం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు. ప్రధానంగా పట్టణంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆశిత్ కుమార్, మాజీ చైర్మన్ శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ సైదులు గౌడ్, ఏఈ శివకృష్ణ, శ్రీనివాస్, శేఖర్, ఓం ప్రకాష్, సూరి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బడ్జెట్లో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం '



కందనూలు : రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఇచ్చే రూ.3016లతో బతికేది ఎట్లా ఎద్దేవా చేశారు. 2,90,396 వార్షిక బడ్జెట్లో రెవెన్యూ వ్యయం 2,11,685 కోట్లు ప్రతిపాదించింది. రూ.2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 5 శాతం నిధులు అంటే 10,584.25 కోట్లు కేటాయించాలన్నారు.వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవసరమైన రుణాలు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. రేషన్ డీలర్ నియామకాల్లో వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా తెనుగోళ్ళ మిత్ర బృందం భవన నిర్మాణానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలి

నవతెలంగాణ - కందనూలు



జిల్లా తెనుగోళ్ళ మిత్ర బృందం భవన నిర్మాణనికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ,సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులుపెబ్బేటి మల్లికార్జున్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సొసైటీ మీటింగ్ హాల్ నాగర్ కర్నూల్ మండల మత్స్య సహకార సంఘాల మండల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పెబ్బేటి మల్లికార్జున్ హజరై మాట్లాడారు.. మత్స్యకారులు అన్ని విధాలుగా ముందుండాలన్నారు. ప్రతి మత్స్యకారుడు చనిపోయిన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు లక్షల బీమా పొందే విధంగా చేపడుతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అడ్వకేట్ గొర్ల శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోల్ దాస్ ,రాము మత్స్య కారులు మండల ఉపాధ్యక్షుడు గూళ్ళ చెన్నై కేశవులు, ఈర్ల శోభన్, కొరుపాల చంద్రశేఖర్,కార్యదర్శి గొడుగు సహదేవుడు, మండల ప్రచార కార్యదర్శి కొండమోని భీమ్మయ్య, యనమోని తిరుపతయ్య , జిల్లా కార్యదర్శి బచ్చలి బంగారయ్య, జిల్లా అధికార ప్రతినిధి తవిటి నిరంజన్, పాల్గొన్నారు.

అక్కమాదేవి గుడికి సోలార్ లైట్లు వితరణ

- మాతృభూమి సంస్థ అధ్యక్షులు పారసాని రమాకాంత్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నల్లమల లో వెలసిన శ్రీఅక్కమా దేవి గుడికి 10 వేల రూపాయల విలువ గల సోలార్ లైట్లనును ఇచ్చామని మాతృ భూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పారసాని రమాకాంత్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మాతృభూమి కార్యాలయంలో నల్లమల్ల అడవిలోని కృష్ణానది ఒడ్డున విద్యుత్తు సౌకర్యం లేని గృహలో వెలసిన చెంచుల ఆరాధ్య ద్కైవం శ్రీ అక్కమాదేవి గుడికి 10 వేల రూపాయల విలువైన సోలార్ లైట్లను మాతృభూమి సంస్థ అధ్యక్షులు రమాకాంత్ గుడి నిర్వాహకులు గురువయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబిడి ఫౌండేషన్ చైర్మన్ చింతల భాస్కర్, మల్లికార్జున్, పోతుల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులందజేత

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీకి చెందిన లబ్ధిదారులకు బుధవారం కల్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అచ్చంపేట తహసీల్దార్ జై కృష్ణయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసి రామ్ నాయక్, రంగాపూర్ సర్పంచ్ లోక్యా నాయక్, బొమ్మనపల్లి సర్పంచ్ బోడుకా నాయక్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



అభివృద్ధికి నోచుకోని అచ్చంపేట..!

- హామీలు అమలు చేయడంలో పాలకులు విఫలం
- 9 ఏండ్ల కాలంలో అభివృద్ధి శూన్యం

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోవడం లేదు. మేజర్ గ్రామపంచాయతీ నుంచి నగర పంచాయతీగా, నగర పంచాయతీ నుంచి పురపాలక సంఘంగా ఏర్పాటు అయింది. కానీ ఎన్నికల సందర్భంగా పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. రాష్ట ఏర్పాటు అయి 9 ఏళ్లు గడుస్తున్నప్పటికీ అభివృద్ధి శూన్యంగా ఉంది..





నవతెలంగాణ అచ్చంపేట

నియోజకవర్గంలో ఎస్సీ , ఎస్టీలు అధికంగా ఉన్నారు .85శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తారు..అదేవిధంగా రోజువారి వ్యవసాయ కూలీల పని చేస్తున్న వారు అధికంగా ఉన్నారు... 450 లక్షలతో ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్వెజ్ మార్కెటింగ్ కు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాలేదు. 150 లక్షలతో స్మృతి వనం నిర్మాణం శంకుస్థాపనకే పరిమి తమైంది. పట్టణంలో 50 లక్షల రూపాయలతో అంబేద్కర్ విజ్ఞాన భవనకు శంకుస్థాపనకు పరిమితమైంది..

తెరుచుకొని లెదర్ పార్క్- ఉపాధి కోల్పోయిన చర్మకారులు

అచ్చంపేట నియోజకవర్గంలో మాదిగలు అధికంగా నివాసం ఉంటున్నారు . వీరి వృత్తి చెప్పులు తయారు చేయడం. బల్మూర్ మండలం జీనుకుంట గ్రామ శివారులో మినీ లేదర్ పార్క్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి 450 మంది చర్మకారులు మద్రాస్ నగరంలో చెప్పుల తయారీలో శిక్షణ పొందారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సర్టిఫికేట్ తీసుకున్నారు. లెదర్ పార్క్ మూతపడడంతో చర్మకారులు ఉపాధులు కోల్పోయారు. పట్టణంలోని రోడ్డుపక్కల తెగిన చెప్పులు కుట్టుకుంటూ జీవనం గడుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాలకులు ఉపాధి కల్పిస్తామని లెదర్ పార్కును ప్రారంభిస్తామని,చర్మకారులకు ఉపాధి కల్పిస్తామని గొప్పగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి రాగానే హామీలు మర్చిపోతున్నారు. విలీల గ్రామపంచాయతీ ల పరిస్థితి ఏంటి పురపాలక సంఘం సమీపంలోని గ్రామ పంచాయతీలను విలీనం చేశారు.లింగోటం,పలకపల్లి, పోలిశెట్టిపల్లి ,చౌటపల్లి, లక్ష్మాపూర్,నడింపల్లి , గ్రామపంచాయతీలను పురపాలిక సంఘంలో విలీనం చేశారు.ఆయా గ్రామాల ప్రజలు మునిసిపాలిటీలో కల్పొద్దు అంటూ వ్యతిరేకించారు.రిలే దీక్షలు చేశారు. దీంతో అప్పుడు మునిసిపాలిటీ ఎన్నికల అప్పుడు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అచ్చంపేటలో పర్యటించారు. గ్రామపంచాయతీ లు గానే ఉంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఆ గ్రామ పంచాయతులకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించలేదు. ప్రత్యేక అధికారులతో పాలన సాగిస్తున్నారు. గ్రామస్తులు తీవ్ర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.

స్మృతివనం ఏమయింది...!

పట్టణంలో ప్రతి ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించాలని ఫారెస్ట్ కార్యాలయం సమీపంలో స్మృతి వనం ఏర్పాటు చేశారు.మున్సిపాలిటీ నుండి ప్రజాదనం రూ 5.లక్షలు ఖర్చు చేశారు. కానీ ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది.

ఋషుల చెరువు ఏళ్లుగా అభివృద్ధి లేదు.

అటవీ ప్రాంతంలోని ఋషుల చెరువు ఏళ్లుగా పూర్తి స్థాయి మరమ్మతులకు నోచుకోవడం లేదు. వర్షాలకు చెరువు కట్ట తెగినప్పుడు తాత్కాలికగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఋషుల చెరువు కింద బాణాల , చౌటపల్లి, నడింపల్లి , గ్రామాల చెరువులు ఉన్నాయి . ఒక్కొక్క చెరువు పరిధిలో కొన్ని వందల ఎకరాల ఆకట్టు భూములు ఉన్నాయి.. పాలకులు గత 20.ఏళ్ళుగా అటవీ శాఖ అనుమతి తీసుకురాలేకపోతున్నారు.. పాలకులు నిర్లక్ష్యం కారణంగా వందల ఎకురాలు భూములు నిరుపయోగంగా ఉన్నాయి. సాగుకు నొచుకొవడం లేదు.

మినీ ట్యాంక్ బండ్ ఏమైంది...!

పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించాలని ఉద్దేశంతో పట్టణంలోని మల్లంకుంటను అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్ గా అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజలకు హామీ ఇచ్చారు. 2 కోట్లకు టెండర్ ఇచ్చారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసిరికంగా సగం పనులు చేసి బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారు. మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయి. పారిశుధ్యం లోపించింది. నాలుగు ఏళ్ళుగా మిని ట్యాంక్ బండ్ ను పట్టించుకోడం లేదు. దింతొ పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కరువైంది.

పట్టణంలో రోడ్డు వెడల్పు చేయడం లేదు .నివాస గృహాలు పెరుగుతున్నాయి.

వాహనాల రాకపోకలు పెరిగాయి రొడ్డు రద్దీగా ఉంటుంది. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ముస్లింల గోరీల వరకు రోడ్డులో వెడల్పు చేయాలని ఆర్ అండ్ బి అధికారులు భావించారు..3.ఏండ్ల క్రితం రోడ్డు వెడల్పులో ఎవరెవరి ఇండ్లు పోతున్నాయో వారికి మున్సిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చారు.. ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూల్చిన దాఖలు లేవు. రోడ్డు వెడల్పు చేయలేదు.. ట్రాఫిక్ సమస్యతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పెరుగుతున్న జనాభాకు మెరుగైన సేవలు , సౌకర్యం ఉండాలంటే విశాలమైన రోడ్లు ఎంత అవసరం.. ఈ దిశగా అధికారులు పాలకులు కృషి చేయడం లేదు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం



నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలోని 18 వ వార్డులో అపరిస్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ హామీ ఇచ్చారు. బుధవారం 18వ వార్డులో డ్రైనేజీ సమస్య ఉందని తెలిసిన వెంటనే పురపాలక సిబ్బందితో కలిసి 18 వ వార్డులోని సమస్యలను పరిశీలించారు. 18వ వార్డు చర్చ్ కాలనీలో ఉన్న తిర్పతయ్య ఇంటి దగ్గర ఉన్న డ్రైనేజీ కాలువ సమస్య ఉన్నందున టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వారా రోడ్డు యొక్క వెడల్పు, డ్రైనేజీ కాలువ యొక్క కొలతలు తీయించి కాల్వలను లింగాల రోడ్‌లో ఉన్న పెద్ద కాల్వకు కలిపి సమస్య పునరావృతం కాకుండా చేస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ- కల్వకుర్తి

ఈనెల 12 13 14 తేదీలలో అస్సాం రాష్ట్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు భోజరాజు శ్రీనివాసులు కోరారు.బుధవారం సాయంత్రం పట్టణంలోని భాను నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద బారిన పడిన భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. ఆల్ ఇండియా మహా సభలలో కార్మికుల సమస్యలపై చర్చిస్తామని చెప్పారు ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు గౌడు యాదయ్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,మల్లయ్య ప్రభాకర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వీధిలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ గురించి వివరి స్తున్నారు. పట్టణంలో రెండవ రోజు యాత్ర కొనసాగింది. పార్టీ సెలవులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల జీవితాలు బాగుపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి జగన్, మాజీ వార్డు సభ్యులు దామోదర్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, గోపాల్, ఆంజనేయులు యాదవ్, దాస్య నాయక్ పాల్గొన్నారు.


మహిళలకు ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రానికి చెందిన అనారోగ్య గుద్దటి పారిజాత కుటుంబానికి మండల మాదిగల ఐక్య వేదిక అధ్వర్యంలో రూ. 76100 ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం మండల మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బాధిత కుటుంబాని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య వేదిక నాయకులు, ప్రజా ప్రతినిధులు జయ ప్రకాష్, నక్కరకంటి శ్రీనివాస్, దార్ల కుమార్,జంగయ్య, గుద్దటి ప్రభాకర్, మీసాల అంజయ్య, తక్కళ్ళపల్లి శేఖర్,పుల్లయ్య,దాసరి రాము,గున్నెల శ్రీను, జనార్ధన్, శశి, అంజయ్య, ఈశ్వర్, అనిల్,నాగేశ్వర్,విజేందర్,కొమ్ము అంజయ్య, జలేందర్, నర్శింహ్మ, జగన్,జంగయ్య,బాల్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోనే తీష్ట వేసిన నిందితులు : ఎంఐఎం

నవతెలంగణ - ధరూర్



మున్సిపాలిటీలోనే నిందితులు తీష్ట వేయడం ఎంతవరకు సమంజసమని ఎంఐఎం జిల్లా సెక్రెటరీ అల్తాఫ్ హుస్సేన్,మండల అధ్యక్షులు ఎండీ రఫీలు ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని పార్టీ క్యాంప్ ఆఫీసులో వారు మాట్లాడుతూ జిల్లాలోనే సంచలనంగా మారి మహిళల మర్యాదను తీసిన ఇటువంటి వారిని మున్సిపాలిటీలో ఉంచి పనులు చేయించే నాయకులు ప్రజల గురించి ఆలోచించాలని అన్నారు. మహిళల మర్యాదతో ఆడుకొని జిల్లా వ్యాప్తంగా గద్వాల పేరును సోషల్ మీడియాలో టీవీ ఛానల్‌ల లో పత్రికలలో రచ్చ రచ్చ చేసిన వారిని మున్సిపాలిటీలో పెట్టుకుంటే మహిళలు మున్సిపాలిటీకి ఎలా వస్తారని అన్నారు. నిన్న కాక మొన్న జరిగిన సంఘటనతో మహిళలు బజార్లలో ధైర్యంగా తిరగలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన మహిళలు, ప్రజల గురించి ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ - కోడేరు

మండలంలోని బావాయిపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ డీ.కర్రెమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించు కోవాలన్నారు. అవసరమైన వారికి సంబంధించిన కళ్లద్దాలు కూడా తీసుకోవాలని గ్రామస్తుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గురు ప్రసాద్,డాక్టర్ జగన్నాథం,రవి ఉపసర్పంచ్ ఏ.కాసిం, గ్రామపం చాయతీ కార్యదర్శి ఎం. మహేష్, ఏఎన్ఎం పార్వతమ్మఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం నివ్వెర పోయేలా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్సీ

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్



రాష్టం వచ్చిన తర్వాత ప్రపంచమే నివ్వెర పోయేలా సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.నాగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్టం కోసం జరుగుతున్న ఉద్యమ సమయంలోనే కేసీఆర్ విజన్ ఉందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నామని తెలిపారు. రాష్టం వచ్చిన తర్వాత ప్రపంచమే నివ్వెర పోయేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సిఎం కేసీఆర్ ఏది చేసినా అది చారిత్రాత్మకంగా మారు తొంద న్నారు. దేశంలోని రాజకీయ పార్టీలను కూడగట్టి అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. కాంగ్రెస్‌ను ఒప్పించి రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. దళితులు, రైతులకు ఇస్తున్న రైతుబందు, దళితబందు వంటి పథకాలు చారిత్రాత్మకంగా నిలుస్తున్నాయని గుర్తుచేశారు. అదేవిధంగా ఉచిత విద్యుత్, సాగునీరు కళ్యాణ లక్ష్మి, రెండు పడకల గదుల నిర్మాణం, అనేక పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని చేప్పారు. ఒక కల్వకుర్తి నియోజకవర్గంలోనే నేను సుమారు కళ్యాణ లక్ష్మి తధితర కార్యక్రమాలకు సుమారు రూ. 12 కోట్లు ఇస్తున్నారు. పెన్షను కింద ప్రతి గ్రామంలో రూ. ఐదు లక్షల నుంచి 20 లక్షల వరకు వచ్చాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు నిత్యం జరుగుతుండేవి. ఇప్పుడా పరిస్థితులు లేవన్నారు. కోట్లు ఖర్చు చేసి సీటీలో అనేక ఫ్లైఓవర్‌లు, మెట్రో రైళ్ల ఏర్పాటు చేశారన్నారు. బీహర్, రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. విభజన తర్వాత సాంకేతిక కారణాల వల్ల తెలంగాణకు చెందిన రూ. 459 కోట్లు ఎపీలో పడ్డాయని ఆరోపించారు.బహుళ అంతస్తులో సెక్రటేరియట్‌ను మన సిఎం ప్రపంచం ప్రజలు ఆశ్చర్య పోయేలా నిర్మాణం చేశారన్నారు.125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహం పనులు చేస్తున్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పేరుతో ఎర్రకోటపై గులాబి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరు కల్వకుర్తి నుండి పోటీ చేస్తారనే ప్రచారం ఉంది నిజమేనా అని ప్రశ్నిస్తే... నిజమే. నాక గ్రామాలల్లో ప్రజల మద్దతు ఉందన్నారు. స్వార్థం లేకుండా పనిచేస్తున్న నాయకులను పరిశీలించి ఆదరించాలని కొరారు.

పశుమిత్రులకు కనీస వేతనం ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు



పశుమిత్రులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సూపరెంటెంట్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలలో చురుకుగా ఉన్న సభ్యురాలిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి పశుమిత్రగా నియమించారన్నారు. వీరంతా అత్యంత పేద కుటుంబాలకు చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు. పశుమిత్రలు పశుపోషకులకు - పశు సంవర్ధక శాఖకు మధ్య వారధిలా పనిచెస్తూ పశువులకు వైద్య సేవలు, పశు పోషణ పై అవగాహన కల్పిస్తూ పశూత్పత్తుల మార్కెటింగ్ సమాచారం, పశువుల భీమా మొదలైన సేవలు అందిస్తారని తెలిపారు. తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్ నివేదిక ప్రకారం తెలంగాణలో ఉన్న సుమారు 3 కోట్ల యాభై లక్షల మూగ జీవాలకు మసూచి, గాలికుంటు, నీలి నాలుక, గొంతు వాపు, మూతి, కాలి పుండ్ల వంటి పన్నెండు నుండి ఇరవై రకాల వ్యాధులకు క్షేత స్థాయిలో చికిత్స చేస్తారు. పశు గణన కోసం పశువులకు ట్యాగులు వేస్తూ, పశువుల గాయాలకు డ్రెస్సింగ్ చేస్తూ క్రమానుసారంగా నట్టల మందు, వాక్సినేషన్ చేస్తూ పశువుల ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ ఉంటారని గుర్తుచేశారు. పశుమిత్రలు పశువులకు వైద్యం చేస్తున్న క్రమంలో పశువుల దాడులకు గురౌతూ, వాటికి సోకిన వైరస్ వీరికీ సోకుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్నారు.దేశ ఉత్పత్తిలో రెండవ భాగంగా ఉన్న పశుసంపదను పరిరక్షిస్తున్న పశుమిత్రలకు ప్రభుత్వం ఎలాంటి వేతనం గానీ పని భద్రత కాని కల్పించకపోవడం దుర్మార్గం. ఈ నేపథ్యంలో పశు మిత్రల పనిని క్రమబద్ధీకరించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు పశుమిత్రల పనిని క్రమబద్ధీకరించి కనీస వేతనం ఇవ్వాలి. పశు మిత్రలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. పశుమిత్రలకు యూనిఫాం, గౌజులు, మాస్కులు, మందులతో కూడిన కిట్ ఇవ్వాలన్నారు.సౌకర్యం కల్పించాలి.పని భద్రత, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి. ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ చైతన్య మంజుల, రాధా, లలిత ,శిరీష, చరిత, శివ లీల, రాధా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధి : నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ- కందనూలు

కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ శాఖలు నిర్వీర్యం అయ్యాయని రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖలతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల పేద బడుగు బలహీన వర్గాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి విమర్శించారు. బుధవారం నియోజకవర్గంలోని తాడూరు మండలం చర్ల తిరుమలాపురం గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు .. ఈ సందర్భంగా ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందక ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం వల్ల ఆర్థిక భారం పడుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను భారీగా పెంచారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఇటీవల పూర్తి చేసిన భారత్ జోడో కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. గ్రామాలలో పాదయాత్ర సందర్భంగా ప్రజల సమస్యలు తెలుస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలు అందాయి తప్ప కేసీఆర్ పాలన తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. 24 గంటల విద్యుత్ సరఫరా వ్యవసాయ పొలాలకు అందడం లేదని ప్రాజెక్టులకు డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల పూర్తి ఆయకట్టుకు నీరు అందడం లేదన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలకు డబ్బులు అందడం లేదని ఆయన ఆరోపించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ రఘు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పీసీసీ సభ్యులు బాలా గౌడ్ ,నాయకులు గోవర్ధన్ రెడ్డి ,నారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణి ,గోవర్ధన్ రెడ్డి, తెలకపల్లి జడ్పిటిసి సుమిత్ర ,బాలయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు అహ్మద్‌పాషా పాల్గొన్నారు



నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 గురువారం 9 ఫిబ్రవరి 2023

11న లోక్ అదాలత్

కందనూలు : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కోర్టు ఆధ్వర్యంలో మూడు బెంచీలు, కల్వకుర్తి కొల్లాపూర్ మరియు అచ్చంపేట కోర్టుల్లో ఈ నెల 11న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని కల్వకుర్తి కొల్లాపూర్, అచ్చంపేట కోర్టు కేంద్రాల్లో లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. రాజీకి ఆమోద యోగ్యమైన అన్ని సివిల్, క్రిమినల్, మోటారు ప్రమాద, కుటుంబ వివాద కేసులు పరిష్కరిస్తారన్నారు. ఎక్కువ కేసుల పరిష్కారానికి తోడ్పడాలని ఆయన పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

విద్యార్థికి అభినందనలు

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన ఎస్వీఎస్ విద్యార్థిని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థి ఎం. వెంకటేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థి మొదటి విడతలో జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 96.59% సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి పేట జిల్లా ఖ్యాతి దేశా నలు మూలలో చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషమ్మ మురళీధర్, అధ్యాపకులు నరసింహులు శివకుమార్ లక్ష్మీనారాయణ మరియు విద్యార్థి తండ్రి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ (నవీకరణ) అప్డేట్ చేసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ- ధరూర్

జిల్లాలో ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు దాటిన వారు తప్పని సరిగా ఆధార్ నవీకరణ అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కల్లెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు మీసేవ సెంటర్ల ఆపరేటర్లు,జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆధార్ సర్వీసు సేవా కార్యకలాపాల పై మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అంగన్వాడీ సెంటర్ల ద్వారా ఆధార్ నమోదు చేయాలనీ, 05-12 సంవత్సరాల వయస్సు గల వారిని విద్యాశాఖ ద్వారా నమోదు చేయించాలన్నారు. వైద్య శాఖ అప్పుడే పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికేట్ తో పాటు ఆధార్ నమోదు చేయాలనీ అన్నారు. మొదటి సారిగా ఆదార్ నమోదు చేసే వారికీ ఎలాంటి రుసుము తీసుకోరాదని ఆధార్ ఆపరేటర్లకు సూచించారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ధరల పట్టికను తెలుగులో డిస్ప్లే లో ఉంచాలని, ఆధార్ నమోదు కోసము బర్త్ సర్టిఫికేట్, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడి , బ్యాంకు పాస్ పుస్తకము ఏదైనా ఐ డి ప్రూఫ్ తో అప్డేట్ చేసుకోవాలన్నారు. మొబైల్ నెంబర్ తప్పని సరిగా ఉండాలన్నారు. ఆధార్ పై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉంటే జోగులాంబ గద్వాల జిల్లాగా మార్చుకోవాలని సూచించారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగే ఆధార్ నమోదు కార్యక్రమ్మాన్ని త్వరగా పూర్తి చేయించాలన్నారు.మండలాల వారిగా లిస్టు తయారు చేసి మీకు ఇచ్చిన 9 ట్యాబుల ద్వారా ఆదార్ నమోదు వేగవంతం చేయాలనీ విద్యా శాఖ అధికారికి ఆదేశించారు. సమావేశం లో జిల్లా ఎస్పీ సృజన, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు ,ఆధార్ రిజినల్ అధికారి వినయ్ ,శిశు సంక్షేమ అధికారి ముసాయిదా బేగం, డీఈఓ సిరాజుద్దీన్, శ్వేత ప్రియదర్శిని, ఇడి ఎం శివ , ఆధార్ నమోదు ఆపరేటర్లు ,తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

- ప్రజాప్రతినిధులు,
- పలు శాఖల అధికారులు గైర్హాజరు



నవతెలంగాణ- నర్వ

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది.బుధవారం ఎంపిపి కే జయరాములు శెట్టి అధ్యక్షతన నర్వ మండల కేంద్రం లోని ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచులు,ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకు రావడంలో పూర్తిగా విఫలమయ్యారు.కొన్ని శాఖల అధికారులు,కొన్ని గ్రామాలకు సంబందించిన సార్పంచులు,ఎంపిటిసిలు కూడా గైర్హాజరు కావడంతో సమావేశం త్వరగానే ముగించారు.20పంచాయతీల్లో కేవలం కొన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు మాత్రమే నోరు విప్పారు.కొన్ని శాఖల అధికారులు మాత్రమే చేసిన పనుల వివరాలను సభలో చదివి వినిపించారు.

అధికారుల నిర్లక్ష్య సమాధానం

బుధవారం నర్వ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నర్వ మండలంలోని పలు గ్రామాలకు భగీరథ నీరు రావడంలేదని ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకురాగా గ్రామాల్లో ఉన్న బోర్లను బాగు చేయించుకోండి అని అధికారులు నిర్లక్ష్య సమాధానమివ్వడం సరికాదని ఉందే కోడు గ్రామ ఎంపీటీసీ సభ్యులు పసుల నీరజ్, ఇతర ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందున్న బోర్లను రిపేరు చేయమని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ప్రజా ప్రతినిధులు సభలో వివరించారు..ఇట్టి విషయంపై భగీరథ ఏఈ స్పందించి రోజుల నుండి నీళ్ల ప్రాబ్లం ఉన్నది వాస్తవము. కానీ అప్పటివరకు గ్రామాల్లో ఇంతకుముందు ఉన్నటువంటి బోర్లను ఇతర వాటిని వినియోగంలోకి తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని సూచించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వీనావతి,ఎంపీడీఓ రమేషకుమార్, డీటీ కాలప్ప,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి '

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీఅని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీఅని, ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని టీ పిసిసి సభ్యులు చింతలపల్లి జగిత్యాలరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తీర్ నాంపల్లి, వేడుకరావుపల్లి, మారేడుమాన్ దీన్నే గ్రామాలలోటిపిసిసి సభులుచింతలపల్లీ జగదీ స్వరావు పలుగొనారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పేద ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని, అదేవిధంగా మనకు ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేసింది ఇచ్చింది సోనియా గాంధీ అమ్మ అని, తెలంగాణ ప్రజలు సోనియమ్మకు ఎంతో రుణపడి ఉన్నారని,అమెరునం తిరుచు కోవడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ,ముష్టిపల్లి ఎంపీటీసీ కాజా, యువనయకుడు రసులు ముష్టిపల్లి సర్పంచ్ నాగమ్మ కురుమయ్య ,కో ఆప్షన్ నెంబర్ బాలపేరు, ఉపసర్పంచ్ , రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రాగాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి సింగల్ విండో డైరెక్టర్ నాగులునాయక్ బుధవారం రూ. 51 వేల విరాళం అందజేశారు. ఈ సందర్బంగా నాగులు నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవ భక్తి తో మెలగాలని పేర్కొన్నారు. పోచమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామస్వామి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మెండే కొండల్ యాదవ్ బండ బుచ్చి రెడ్డి,శేవ్వ నర్సిహ్మ,శేవ్వ వెంకటేష్,గోలి నర్సిరెడ్డి, చందుపాషా, తిరుపతయ్య,చెన్నోజు కృష్ణ, జీఎస్ఆర్ యువసేన నాయకులు బర్కం గణేష్,గిరి,శివ లక్ష్మయ్య,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఓసీ అందజేత

తెలకపల్లి : మండల పరిధిలోని ఆలేరు గ్రామానికి చెందిన సాతాపురం శ్రీనివాసులు ఇటీవల ప్రమాదవశాత్తు ఎడ్ల బండి నుండి కింద పడి రెండు కాళ్లకు ఫ్యాక్చర్ అయ్యాయి. అతనికి మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేసి చికిత్స చేయగా హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో మరొక కాలుకు ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నందున విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1లక్ష రూపాయలు ఎల్ ఓ సి లెటర్ బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా బాధ్యత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

దళిత గిరిజన చట్టాలతో డైరీ తీసుకురావడంఅభినందనీయం: ఎస్పీ

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ కార్యలయంలో ఎస్పీ మనోహర్ చేతుల మీదుగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 2023 డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మనోవర్ మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందన్నారు. కేవీపీఎస్ దళిత గిరిజన చట్టాలతో డైరీ తీసుకరావడం అభినందనీయమని ఎస్పి అన్నారు. దళిత గిరిజన చట్టాల పౌర సమాచార హక్కులను, దేశం కోసం అహర్నిశలు పాటుపడిన సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేసిన మహానుభావుల జీవిత చరిత్రను సంక్షిప్తంగా పొందుపరచడం దళిత గిరిజనులకు ప్రభుత్వం అందుబాటులో ఉంచే చట్టాలను జీవో కాఫీలను సైతం ఇందులో పొందుపరచడం, ఒక సంక్షిప్త సమాచార



దర్శినిగా కేవీపీఎస్ డైరీ ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామిక హక్కులు అనేకం మన దేశ రాజ్యాంగం కల్పించిందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.కేవీపీఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు. ఒక గొప్ప సిద్ధాంతం స్పష్టమైన కార్యాచరణతో కేవీపీఎస్ అనేక విజయాల సాధించిందన్నారు. సామాజిక అనిచివేతకు ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కెవిపిఎస్ నిర్మించే అన్ని పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు జరిగితే ఉద్యమిస్తున్నటువంటి యువతరం నేడు మనువాదం ద్వారా మన రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదం పైన సంఘటిత ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలన్నారు. గత 15 ఏళ్లుగా కెవిపిఎస్ ముద్రిస్తున్న డైరీ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సంగం సీనియర్ నాయకులు కేతపల్లి సత్యనారాయణ ,భాస్కర్ హనుమంతు, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్

- తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను దివిద్దాం.
- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

నవతెలంగాణ - ఊరుకొండ

ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చిన బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. బుధవారం హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ రాహుల్ గాంధీ సందేశ పత్రం గడప గడపకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రకు సంఘీభావంగా బుధవారం ప్రతి గడపగడపకు వారి సందేశాన్ని తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో తేవడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పార్టీకి పనిచేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద, బలహీన, వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లనే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉందని, అటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికి దక్కుతుందని అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబమే బాగుపడ్డది కానీ ప్రజలు కాదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్



పార్టీని అధికారంలో తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త ఆరు నెలలపాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి తమ వంతు కృషి చేయాలని, వారికి అండగా ఉంటామని ఏప్పుడు పిలిస్తే అప్పుడు ఏ గ్రామమైన రావడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. కార్యక్రమంలో మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, ఆలయం మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, నాయకులు ఆయుబ్ పాషా, వహీద్, మనోహర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అజహర్, శ్రీశైలం, షైబాజ్, ప్రవీణ్ రెడ్డి, రాజు, ఆది, మాసుం, షాకిర్, మధు తదితరులు పాల్గొన్నారు.

'క్రషర్ మిషన్ నిలుపుదల చేయాలి '

నవ తెలంగాణ- గట్టు

మండలంంలోని రాయపురం, తారపురం గ్రామాల సమీపంలో భారత్ మాల రోడ్డు పనులలో భాగంగా క్రషర్ మిషన్ ను ఏర్పాటు చేశారు. దీంతో చుట్టూ పక్కన గ్రామాల్లోని పంట పొలాలు,గ్రామాల్లోని ఇండ్లు అన్ని దుమ్ము, ధూళితో నిండిపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభ్యర్థన మేరకు.. బుధవారం ఎంపీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పాటు గ్రామస్తులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఆ చుట్టూ పక్కన ఉన్న పంట పొలాలు, అక్కడనే ఉన్న వైకుంఠధామం సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రగతి కింద నిర్మించారని తెలిపారు. బ్లాస్టింగ్ సమయంలో రాళ్ల పడి కట్టడాలు దెబ్బతిన్నాయని అక్కడి వారిని ఆరా తీయగా ఎలాంటి అనుమతులు లేవు అని తెలడంతో వెంటనే క్రషర్ మిషన్ నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు. రాయపురం , తారపురం సల్కాపురం సర్పంచ్‌ల పంచాయతీ తీర్మానం లేకుండా కంకర మిషన్ ఏర్పాటు



చేశారని, వెంటనే పనులు నిలిపి వేయాలని ఆయా గ్రామాల సర్పంచ్ లు రైతులు నిలుపుదల చేశారు. క్రషర్ మిషన్ పనులు నిలుపుదల చేస్తూ ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దు అని గట్టు మండలం తాహసీల్దార్ రవి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాయపురం సర్పంచ్ ప్రవీణ్ తరాపురం సర్పంచ్ నల్లన్న గౌడ్, రాయపురం గ్రామ ఎంపీటీసీ రంగస్వామి షెడ్రిక్, బుడ్డప్ప గద్వాల తిమ్మప్ప,పగుంటప్ప, కర్రెప్ప, గోవిందు, పెద్ద వెంకటేష్,సిద్ధు, పరమేష్ నర్సిములు, గురాన్న రాములు, రాజు, తిమ్మప్ప, మహేష్ ,సుదర్శన్, నగేష్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీడుపత్తి రైతులపై జరిగే దోపిడీలను అరికట్టాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

సీడ్ పత్తి రైతులపై దళారులు చేస్తున్న దోపిడీని అరికట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడులు పెరుగుతున్న ప్యాకెట్ పై రేట్లు పెంచడం లేదని వెంటనే రేటును పెంచాలన్నారు. మార్చిలోపు పేమెంట్లు జరిగేలా రైతులతో ఒప్పందాలు చేసుకోవాలని, 2020 వ సంవత్సరం నుంచి ఫెయిల్ అయిన విత్తనాలకు రీశాంపిల్ నిర్వహించాలన్నారు. గత 30 సంవత్సరాలుగా జిల్లాలో వేల మందికి పైగా రైతులు అత్యధికంగా సీడ్ పత్తిని సాగు చేస్తున్నా రైతు కన్నా మధ్యవర్తులుగా ఉన్నటువంటి దళారులు కోట్లకు పడగలెత్తుతున్నారన్నారు. అనేక రకాలుగా రైతులను దోపిడీకి గురి చేస్తూ రైతుల భూములు లాక్కుంటున్న ఈ ప్రాంత పాలకులు ప్రశ్నించకపోవడం శోచనీయమని అన్నారు. ఇకనైనా ఈ రైతులపై దోపిడీ ఆగకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని అన్నారు. సీడ్ పత్తి వ్యవహారంలో పారదర్శకత ఉండాలంటే వ్యవసాయ శాఖకు జవాబుదారితనం ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ కి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్ నజుముల్లా,కార్యదర్శి తిమ్మప్ప, ఉప్పరి కృష్ణ హనుమేశ్ ,గోపాల్ ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,పరశురాముడు కార్యదర్శి రాము, ఉపాధ్యక్షుడు మునియప్ప గట్టు మండల అధ్యక్షుడు సారాభాయి బలరాం ఉపాధ్యక్షుడు దయాకర్ కార్యదర్శి నరేష్ కేటి దొడ్డి మండల నాయకులు అంజి భీమన్ గౌడు, యాల్లేష్, చిన్న రాముడు, రమేష్ ఆశన్న,నేతన్న, మీసాల కృష్ణన్న, భూపతి నాయుడు రాము,జగదీష్ ఆంజనేయులు, రాజు నాయుడు, కృష్ణ, వీరేశ్ తదితరులతో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గ్రూప్స్ 2,3,4 అభ్యర్థులకు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ప్రారంభించారు.2, 3,4 గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలంలో అల్పాహారం కొరకు ప్రతిరోజు 75 రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగారెడ్డి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

నర్వ : గ్రామాల్లో బీజేపీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు పగడాకులు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం జలంధర్‌రెడ్డి నివాసంలో నర్వ మండల అధ్యక్షుడు ఎం రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మక్తల్ అసెంబ్లీ ప్రభారి సుభాష్ చందర్‌జీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 11వేల శక్తి కేంద్రాల వీధి సమావేశాలను ఏర్పాటుచేసి సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయాల్సిందిగా కోరారు. మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ అవినీతి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ జిల్లా కార్యదర్శి కురువ సత్యం గారు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వావిల రవి కుమార్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అయ్యన్న, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కంటివెలుగు ప్రారంభం

కోడేరు : మండలంలోని బావాయిపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ డీ.కర్రెమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించు కోవాలన్నారు. అవసరమైన వారికి సంబంధించిన కళ్లద్దాలు కూడా తీసుకోవాలని గ్రామస్తుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గురు ప్రసాద్,డాక్టర్ జగన్నాథం,రవి ఉపసర్పంచ్ ఏ.కాసిం, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం. మహేష్, ఏఎన్ఎం పార్వతమ్మఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా కట్టను కూల్చిన వారిని అరెస్టు చేయాలి

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని గోపాల్ పేట వీధి కూరగాయల మార్కెట్ కు వెళ్లే రోడ్డు పక్కన వార్డ్ నెంబర్ 20, 21 మధ్యలో గల టీడీపీ జెండా కట్టను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ అన్నారు. పేట మరియు మక్తల్ లో టీడీపీ జెండా కట్టలను కూల్చిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కూల్చిన స్థలంలోనే టీడీపీ జెండా కట్టలను పున నిర్మించాలని అన్నారు. లేనియెడల టీడీపీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

శ్రీ తిక్క వీరేశ్వర జాతర ప్రారంభం

నవతెలంగాణ - అయిజ



అయిజ పురపాలిక పరిధిలోని శ్రీ తిక్క వీరేశ్వర స్వామి కొలువై భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న వీరేశ్వర స్వామి దేవుని ఊరేగింపు అట్టహాసంగా ప్రారంభమైంది.జాతరకు తీసుకొచ్చే స్వామి వారి విగ్రహం ఎద్దుల బండి పై అంగరంగ వైభవంగా బాజా భజంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పట్టణ ప్రజలు పెద్దలు ప్రజా ప్రతినిధులు భక్తులు స్వామివారి విగ్రహం తాకి కళ్లకు అద్దుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు పోటీ పడ్డారు ఆలయం చేరుకున్న అనంతరం. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు.జాతర ప్రారంభం కావడంతోఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అజయ్ ,సేవా దళం సభ్యులు పాల్గొన్నారు..

ఒక్క సోషల్ మీడియా పోస్ట్.. పదేళ్ల బాధను తీర్చింది..!

- పదేళ్ల క్రితం తప్పిపోయాడు..
- సోషల్ మీడియా పట్టించింది..!
- తప్పిపోయిన తమ కుటుంబ పెద్దను తమకు దరిచేరేలా చేయండి..!

నవతెలంగాణ- కందనూలు

కొన్ని మిస్సింగ్ కేసులు విచిత్రంగా ఉంటాయి.తప్పిపోయిన ఎన్నో ఏళ్లకు కానీ వాళ్లు మళ్లీ తిరిగి తమ వారిని వెతుక్కుంటూ వస్తుంటారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినా.. ఎంత గాలించినా దొరకదు. అయితే, నేటి కాలంలో సోషల్ మీడియా ద్వారా ఒకటవుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తమ వారు ఎక్కడున్నా రావాలని బంధువులు కుటుంబ సభ్యులు కోరగా చాలామంది ఆ పోస్టును వైరల్ చేస్తున్నారు. దీంతో ఎక్కడో ఒక దగ్గర ఫేస్ బుక్ , వాట్సప్ , ట్విట్టర్ ద్వారా ఆ వ్యక్తికి ఈ సందేశం చేరి తమ వారిని వెతుక్కుంటూ వస్తున్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. పోలీసులు ఎన్ని విచారణలు చేపట్టినప్పటికీ లభించని తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా ఫలితాలు ఉంటున్నాయి. ఇలాంటి ఘటన నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలో చోటుచేసుకుంది. మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ వ్యక్తి ఆచూకీ పదేళ్ల తర్వాత



లభ్యమైంది.మండలంలోని వంకేశ్వరం గ్రామానికి చెందిన కొయ్యల వైకుంఠం (54)కు భార్య పార్వతమ్మ కుమారుడు రంజిత్, కూతుర్లు అనిత, అరుణలు ఉన్నారు. మతిస్థిమితం కోల్పోయిన వైకుంఠం పదేళ్ల క్రితం ఉన్నట్టుండి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతకడం మానేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా ఇచ్చారు. మిస్సింగ్ కేసు నమోదయి 10 ఏళ్లు గడుస్తుంది. అయినా కూడా ఆచూకీ లభించలేదు. సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. రేడియో హెరామ్స్ రమేష్ పేరుతో ఈ వార్త వైరల్ అయింది.అందులో కోల్ కతా సమీపంలో బెహరంపూర్ మానసిక చికిత్స ఆలయంలో చికిత్స పొందుతున్న వారిలో వైకుంఠం కనిపించాడు. గుర్తుపట్టిన గ్రామస్తులు, బంధువులు కుటుంబీకులు సమాచారం ఇచ్చారు.

కనీసం హైదరాబాద్ వరకు తీసుకురండి మేము కలుసుకుంటాం

అతను తమ వద్దకు రప్పించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కనీసం హైదరాబాద్ వరకు తెచ్చిన తమ తండ్రిని తాము కలుసుకోగలమని వేడుకుంటున్నారు. కలకత్తా వరకు వెళ్లి వారిని తీసుకొని వచ్చే ఆర్థిక స్తోమత వీరికి లేకపోవడంతో దాతలను, అదేవిధంగా అధికారులను, ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తున్నారు.తప్పిపోయిన తమ కుటుంబ పెద్దను తమకు దరిచేరేలా చేయాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

భార్య పార్వతమ్మ...